క్లుప్తంగా

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మణికుమారి

గొలుగొండ: రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఆస్పత్రి సిబ్బంది పనిచేయాలని ఎంపీపీ గజ్జలపు మణికుమారి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో బుధవారం నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సదుపాయాల కల్పనలో వైద్య సిబ్బంది బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్యామ్‌కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్, గొలుగొండ, పప్పుశెట్టిపాలెం సర్పంచ్‌లు కసిపల్లి అప్పారావు(బుజ్జి), మాకిరెడ్డి విజయలక్ష్మి తదితర్లు పాల్గొన్నారు.

138 మందికి వైద్య సేవలు


కింతాడలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి నిర్మల

కె.కోటపాడు : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల అన్నారు. కింతాడలో బుధవారం ప్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 138 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఆరుగురి ఇళ్లకు వెళ్లి వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ


లచ్చన్నపాలెంలో భక్తులకు అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం: మండలంలోని లచ్చన్నపాలెంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పంపిణీ చేశారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అక్షింతలతోపాటు అయోధ్యలో జరిగే రాముని విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతల వెంకునాయుడు, బొడ్డు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వసతుల కల్పనకు చర్యలు


ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ నాయుడు

రావికమతం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.ఎస్. నాయుడు తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అన్ని బస్సులు ఇక్కడ నిలిపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తక్షణం ఖాళీ చేయాలని ఆదేశాలిచ్చామన్నారు. ఇక్కడ ఒక సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగిని నియమిస్తామన్నారు. ఇంజినీరింగ్ విభాగం అధికారి నర్సింగరావు, విజిలెన్స్ అధికారి చిట్టిబాబు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

మాడుగుల/రావికమతం: రెండు మండలాల్లోని పలు గ్రామాల్లో పశువులకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మాడుగుల మండలంలో కె.జె.పురం, ఒమ్మలి,ఎం.కోటపాడు, శంకరం పంచాయతీల్లో టీకాలు వేశారు. పశుసంవర్ధక శాఖ ఏడీ చిట్టినాయుడు మాట్లాడుతూ మండలంలో 3,996 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. రావికమతం మండలంలో పలు గ్రామాల్లో నిర్వహించిన టీకాలకార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి ప్రసాద్ పరిశీలించారు. రైతులు తమ పశువులకు టీకాలువేయించాలన్నారు.


రాజాం సెక్టారు పరిధిలో వాలీబాల్ క్రీడాకారులు


కె.జె.పురంలో పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీడీవో మీనాకుమారి


పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ రామధర్మజ


క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'

ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు ఉత్సాహంగా పోటల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.


కబడ్డీ ఆడుతున్న మహిళా క్రీడాకారులు


ఎం.కోడూరులో పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు

నర్సీపట్నం: మండలస్థాయి ఆడుదాం.. ఆంధ్రా పోటీలను బుధవారం ఎంపీపీ ఎంపీపీ సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదలతో ఆడి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాలన్నారు. బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ పోటీల్లో 12 టీమ్‌లు పాల్గొన్నాయి. ఎంఈవో సీహెచ్.తలుపులు, ఎంపీడీవో కార్యాలయం ఏవో రమణబాబు, సచివాలయాల మండల కన్వీనర్ శానపతి వెంకటరత్నం, గ్రంథాలయ అధికారిణి దమయంతి, ఎంఎల్‌వో సుర్ల చంద్రశేఖర్, పీడీలు పాల్గొన్నారు.

మాడుగుల: మండల కేంద్రం మాడుగులలో ఆడుదాం ఆంధ్రా పోటీలు ఎంతో ఉత్సాహంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ఎంపీపీ రామధర్మజ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనాకుమారి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ ఎడ్ల కళావతి పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 230 టీములు పాల్గొంటున్నాయని ఎంపీడీవో మీనాకుమారి తెలిపారు.

మాడుగుల రూరల్: ఆడుదాం- ఆంధ్రా పోటీలు మండలంలోని ఐదు గ్రామాల్లో బుధవారం ప్రారంభమయ్యాయి. ఎం.కోడూరు హైస్కూల్ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు పోటీలు ప్రారంభించారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు తదితర్లు పాల్గొన్నారు. కె.జె.పురం హైస్కూలు ప్రాంగణంలో సర్పంచ్ జామి రమణబాబు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో పి.ఎస్.ఎల్. మీనాకుమారి, కార్యదర్శి పెంకి శివ తదితరులు పాల్గొన్నారు కింతలిలో వాలీబాల్ పోటీలను స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు.

క్రీడాకారులకు కిట్ల పంపిణీ

రావికమతం: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను కొత్తకోటలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ, సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా మాట్లాడుతూ క్రీడాకారులు ఈ పోటీల్లో ప్రతిభ చూపాలన్నారు. నాయకులు శీలం శంకరరావు, గుమ్మడు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు స్థానిక గురుకుల కళాశాలలో బుధవారం ఎంపీపీ గజ్జలపు మణికుమారి ప్రారంభించారు. ఎనిమిది వాలీబాల్, రెండు కబడ్డీ టీంలు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ, కొమరవోలులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొర్లె రామస్ ప్రారంభించారు. ఈ పోటీలను మండల ప్రత్యేకాధికారి బి.ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్ పర్యవేక్షించారు, పంచాయతీ కార్యదర్శులు పి.ఎస్.రవికిరణ్, లాలం శివ తగిన ఏర్పాట్లు చేశారు.

బుచ్చెయ్యపేట: మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలను దిబ్బిడి హైస్కూల్ , వడ్డాది కోవెల అప్పనదొర జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బుధవారం జెడ్పీటీసీ దొండా రాంబాబు ప్రారంభించారు. ఈ రెండు మైదానాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు.


మండల స్థాయి క్రీడా పోటీల్లో మాట్లాడుతున్న ఎంపీపీ మణికుమారి


చీడికాడలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ శారదాజానకీరాం

కె.కోటపాడు: మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలను బుధవారం స్థానిక ఎంపీపీ జగన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకోవాలని తెలిపారు. మండల ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ పోటీలను ఈ నెల 23 వరకూ నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని క్రీడా పోటీల్లో 22 జట్లు పాల్గొంటున్నట్టు చెప్పారు. ఎంపీడీవో ప్రసాద్, ఎంఈవోలు సత్యనారాయణ, డి.వి.డి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, ఎస్.రామునాయుడు, ఎ.కోడూరు ఎంపీటీసీలెక్కల గౌతమి,శంకరరావు పాల్గొన్నారు.

నాతవరం: మండల కేంద్రం నాతవరంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు ఆటలు చాలా అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, ఎంఈవోలు తాడి అమృతకుమార్, కామిరెడ్డి వరహలబాబు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: స్థానిక ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మండలస్థాయిలో క్రికెట్, కబడ్డీ పోటీలు జరిగాయి. 46 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలను స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దార్ తిరుమల బాబు, ఈవోపీఆర్‌డీ చైతన్య పరిశీలించారు.

మాకవరపాలెం: ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి ఆటల పోటీలను స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మండల ప్రత్యేక అధికారి కె.మనోరమ ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చీడికాడ: స్థానిక ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా పోటీలను బుధవారం ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాష్, ఎంఈవోలు రమణ, బొంజుబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు,యువజన విభాగం అధ్యక్షుడు స్వామినాయుడు, నాయకులు పరువాడ మహేష్, ఎస్.మహేష్, బలరాం,షేకు సూర్యనారాయణ, మోసూరి సన్నిబాబు, ధర్మిశెట్టి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.


కె.కోటపాడులో కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ జగన్‌మోహన్


దిబ్బిడిలో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు


మండలస్థాయి పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


మాకవరపాలెంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు


రోలుగుంటలో క్రీడాకారులతో నాయకులు,అధికారులు


కొమరవోలులో ఉత్సాహంగా వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు


మండల స్థాయి పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి


చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో క్రీడాకారులతో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి

దళితుల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

దేవరాపల్లి: రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ నెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనాన్ని సీఎం ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని దేవరాపల్లిలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రతో కలిసి డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. అంతకు ముందు డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయమే లక్ష్యంగా సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండల అధ్యక్షుడు బూరె బాబురావు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో నర్సీపట్నం మున్సిపాలిటీ

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ఇతర ఫండ్స్‌తో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. 15, 17, 21 వార్డుల్లో రూ.1.30 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, కర్రి వినీత చైతన్య, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనువాసరావు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనువాస్, మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, పార్టీ నాయకుడు మీసాల సత్యనారాయణ పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ

మాడుగుల రూరల్: మండలంలోని కె.జె.పురంలో కొత్తగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ జామి రమణబాబు బుధవారం పంపిణీ చేశారు. సచివాలయం-1 పరిధిలో 12 మందికి, సచివాలయం-2 పరిధిలో ముగ్గురికి పింఛన్లు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు.పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టరు భీశెట్టి జగ్గప్పారావు, నాయకులు కన్నారావు, మాలినాయుడు, అమ్మతల్లినాయుడు, కార్యదర్శ శివ పాల్గొన్నారు.


పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రమణబాబు


పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ లోవరాజు

రావికమతం: కొత్తకోటలో నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ కోనలోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు శీలం శంకర్రావు పంపిణీ చేశారు. ఈ గ్రామంలో 34 మందికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసింది.

చీడికాడ: తురువోలు సచివాలయంలో బుధవారం సర్పంచ్ మట్టా అప్పారావు, ఉప సర్పంచ్ పి.టి.బాబు పింఛన్లు పంపిణీ చేశారు. నూతనంగా 11 పింఛన్లు మంజూరైనట్లు వారు చెప్పారు. మొత్తం 708 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు లాలం శివకుమార్, గొక్కాకుల వెంకునాయుడు, అరుణ్‌కుమార్, గంటాన అప్పారావు, కోటి పాల్గొన్నారు.


పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ అప్పారావు, ఉప సర్పంచ్ బాబు

సంక్షేమ సారథి జగన్‌కు అండగా నిలవాలి

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- దేవరాపల్లిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


వృద్ధుడికి పింఛన్ నగదును అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

దేవరాపల్లి: ప్రతి ఇంటి తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత దేశ చరిత్రలో సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. దేవరాపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండో రోజు బుధవారం నిర్వహించారు. డిప్యూటీ సీఎంకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి వృద్ధులు, మహిళలు, చిన్నారులను ఆత్మీయంగా పలకరించి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తన వద్ద ప్రస్తావించిన పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రహదార్లు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి దేవరాపల్లిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దిన డిప్యూటీ సీఎంకు ప్రతి ఇంటా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ దేవరాపల్లి సచివాలయం-2 పరిధిలో ప్రత్యక్ష, పరోక్షంగా సంక్షేమ పథకాల రూపంలో రూ.27,32,43,528ను అందజేశామన్నారు. నవరత్న పథకాలతో వెలుగులు నింపిన సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్లు, రేషన్ కార్డులను డిప్యూటీ సీఎం, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరదపురెడ్డి లలితానాయుడు, మండల అధ్యక్షుడు బూరె బాబురావు, కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వి. సింహాచలంనాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గొర్రుపోటు రమాదేవి, గాలి సూర్యలక్ష్మి, వేచలపు వాణి, సోమిరెడ్డి సత్యవతి, గుల్లేపల్లి మురళి, దీవింకర్, కొల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జలకళ పథకం యూనిట్ల అందజేత


పరికరాలను అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయకుమార్

రోలుగుంట: వైఎస్సార్ జలకళ పథకం కింద మండలానికి మంజూరైన నాలుగు యూనిట్ల పరికరాలను బుధవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో కోసూరి సూర్యామణి, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయకుమార్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ రూ.1.80 లక్షల విలువ చేసే యూనిట్‌ను లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, ఎన్.కొత్తూరు సర్పంచ్ పోతల రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వాల ధ్యేయం


గ్రామసభలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో హనుమంతరావు, సర్పంచ్ పైల శిరీష

నాతవరం: పేదల అభ్యున్నతే ధ్యేయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అమలు చేస్తున్నాయని ఎంపీడీవో హనుమంతరావు తెలిపారు. చెర్లోపాలెంలో బుధవారం సర్పంచ్ పైల శిరీష అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల పట్ల అవగాహన పెంచుకు ని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులోత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సర్పంచ్ పైల శిరీష మాట్లాడుతూ పంచాయతీలో ఈనాలుగేళ్లన్నరలో చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ జిల్లా నాయుకుడు గవిరెడ్డి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.